రాగం :    తాళం :    గానం :

రచన : గిడుగు రాజేశ్వర రావు    సంగీతం : కె. రామాచారి

# 11. తోటంతా

| | | | |
|---|---|---|---|
| ప \|\| | తోటంతా పరవశించి | పాటై విరిసింది | |
| | పంచమ స్వరమున కోయిల | పల్లవి వినిపింప | \|\| తో \|\| |
| చ \|\| 1 | ఝుమ్మని తుమ్మెద గుంపులు | శ్రుతులను సవరింప | |
| | తలలూచే తరుశాఖలు | తాళగతులు తెలుప | \|\| తో \|\| |
| చ \|\| 2 | కోకొల్లలుగా చిలుకలు | కొమ్మలపై వాలి | |
| | కొత్త చివురు గుబురులలో | కూరిమి నెరపంగ | \|\| తో \|\| |
| చ \|\| 3 | చలి విరిగిన చిరుగాలుల | సన్నజాజి తావి | |
| | బ్రతుకెంతో తియ్యనిదను | భావన కలిగింప | \|\| తో \|\| |
| చ \|\| 4 | వచ్చే ఉగాది హేలకు | స్వాగతాలు పలుక | |
| | మావిరెమ్మ వేపకొమ్మా | మంతనాలు సలుప | \|\| తో \|\| |